

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

06 డిసెంబర్,2024 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతుపై

# అక్రమ కేసులు

◆ మాజీ జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య



**పెన్‌పహాడ్ డిసెంబర్ 5 (నవభూమి)** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలన చూస్తుంటే ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ రోజులే గుర్తు వస్తున్నాయి అని పెన్ పహాడ్ మాజీ జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు గురువారం మండలంలోని అనంతారం గ్రామంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేసినందున నేడు హైదరాబాద్ లో ని కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లి న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నీ అక్రమంగా అరెస్ట్ చేసి రాయదుర్గం పోలీస్ స్టేషన్ కు తరలించడం అప్రజాస్వామికమని ఇది రజాకార్ల పాలన కంటే దారుణమైన పాలన అని. ఈ క్రమంలోనే ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు యత్నిస్తున్నారు. అక్రమ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే.. ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. హరీశ్‌రావును జగదీష్ రెడ్డి లను అరెస్టు చేసి భయపెట్టించాలనుకోవడం.. సీఎం మూర?త్వమే. అక్రమ అరెస్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి మాజీ మంత్రులు హరీశ్‌రావు,జగదీష్ రెడ్డి వెంటనే విడుదల చేయాలని మామిడి అనిత డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షులు పొదిలా నాగార్జున.బి.ఆర్ ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్.బి.ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిట్టెపు నారాయణ రెడ్డి. దండెం పల్లి సత్యనారాయణ గౌడ్. పాల్గొన్నారు

### బంగ్లాదేశ్‌లో హిందువులను

# కాపాడాలి

**భువనగిరి -నవభూమి:** బంగ్లాదేశ్‌లోని హిందువులను భారత ప్రభుత్వం కాపాడాలని హిందూ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ అన్నారు. బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావంగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భువనగిరిలో నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో ఆయన మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో ఆ దేశ ప్రభుత్వం మద్దతుతో జరుగుతున్న దాడులపై ఐక్యరాజ్యసమితి స్పందించాలన్నారు. దేశంలోని హిందువులందరూ బంగ్లాదేశ్ హిందువులు, ఆలయాలపై జరుగుతున్న అమానుషాలను ఖండించాలని, పార్టీలకతీతంగా నిరసించాలన్నారు. ఇప్పటికైనా హిందువులందరూ ఏకం కావాలని, లేదంటే హిందుత్వానికి ముప్పు పొంచి ఉందన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ చాలక్ బాదం ప్రకాష్, విభాగ్ కార్యవాహ తాడెం పాండు, వీహెచ్‌పీ రాష్ట్ర సహ కార్యదర్శి తోట భానుప్రసాద్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పోత్నక్ రాఘవేందర్, సుక్క శ్రీశైలం, బీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాశం భాస్కర్, చందా మహేందర్‌గుప్తా, మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ కౌన్సిలర్లు చెన్న స్వాతి, నల్లమాస సుమ, జనగాం కవిత పాల్గొన్నారు.



### ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ

# ఎంసిపిఐయు ధర్నా






**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 5:-** ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఇందులో ఒక మహిళలకు బస్సు ఫ్రీ పాస్ మాత్రమే అమలు చేసినారు మిగతా 5 గ్యారంటీలు ఏ రకంగా కూడా అమలుకు నోచుకోవడం లేదన్నారు. వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగుల తక్షణమే అమలు చేయాలని దరఖాస్తు చేసుకున్న వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని పేదమహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలన్నారు. కౌలు రైతులకు కార్డులు ఇచ్చి సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు పేరుతో రాష్ట్రంలో రద్దీగా నడుస్తున్న బస్సు ప్రయాణ వ్యవస్థలో మౌలిక మార్పు తేవాలని అన్నారు. బస్సు సౌకర్యం లేని గ్రామాలకు తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. రద్దు చేసిన 3,000 బస్సులను వెంటనే పునరుద్ధించాలన్నారు పదేకరాలు కలిగి అర్హులైన రైతులందరికీ తక్షణమే రైతుబంధువు విడుదల చేయాలని మిగిలి ఉన్న రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన నిరుద్యోగ భృతి 5000 రూపాయలు ప్రతి నిరుద్యోగునికి ఇవ్వాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఆచరణలో పూర్తిగా విఫలమైతున్నది అడవుల్లో అన్నల వేట పేరుతో అమాయక ప్రజల జనజీవనము అతలా కుతులం చేస్తున్నారు. నిలుపుదల చేయాలని ఇష్టారీతిన ప్రజలపై జరుగుతున్న నిర్బంధకాండను ఉపసంహరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జ్యోతి, చంద్రకళ, భరత్, నాయకులు మురళి ప్రేంకుమార్, ప్రశాంత్, కిరణ్, రమణ పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గ్యార సందీప్

### అధ్యక్షుడిగా ఎన్నికైన గ్యార సందీప్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 05** భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 5 మరో కిరణాలు పురపాలక కేంద్రానికి చెందిన గ్యార సందీప్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం ఆన్లైన్ ఓటింగ్ ద్వారా నిర్వహించిన ఎన్నికలలో భాగంగా 1372 కోట్ల సాధించుకొని గెలుపొందడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలోని యువతను ఐక్యత పరిచి కాంగ్రెస్ పార్టీ పటిష్ట కోసం అనునిత్యం కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కొమ్ము అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ , నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు గుణిగంటి వెంకటేష్ కుక్క కుమార్ కీర్తి సంజీవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాలతో ఘనంగా సన్మానించారు.

# యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా పర్వేజ్



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 5:–** యువజన కాంగ్రెస్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడిగా షేక్ పర్వేజ్ ఎన్నికయ్యారు. గత మూడు నెలల క్రితం ఆన్లైన్లో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరగగా పర్వేజ్ కు 900కు పైగా ఓట్లు వచ్చాయి. అత్యధిక ఓట్లు రావడంతో పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రకటించారు. కాగా ఎన్ఎస్ యుఐ, యువజన కాంగ్రెస్లో కీలకపాత్ర పోషిస్తూ వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. ఈ సందర్భంగా పర్వేజ్ మాట్లాడుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. యువజన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి పాటు పడతానని తెలిపారు. యువకులతో మంచి స్నేహం కలిగి ఉన్న పర్వేజ్ యువజన కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పర్వేజ్ ఎన్నిక పట్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఆజహర్, నాయకులు జావీద్, మొయిజ్, జానీ, పాషా, షఫీ హర్షం వ్యక్తం చేశారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండో సారి ఎన్నికైన అజహరుద్దీన్



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 5:–** గత 2 నెలల కిందట జరిగిన ఆన్ లైన్ పోలింగ్ అనంతరం ఫలితాల్లో అన్ని విభాగాల ఫలితాలు ప్రకటించారు. మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో 1743 ఓట్లు సాధించి మరో సారి అధ్యక్షుడిగా షేక్ అజహరుద్దీన్ రెండో సారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ గెలుపుకు సహకరించిన నల్గొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, ఓటింగ్ ప్రక్రియలో సన్నిహితులకు నియోజకవర్గంలో తనతో పాటు ఎన్నికైన ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, మండల, పట్టణ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ప్రతిఒక్కరికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# నేలసారాన్ని సంరక్షించుకోవాలి

### ఏడిఏలు నాగమణి, దేవ్ సింగ్







**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 5:–** రైతులు భూసారాన్ని సంరక్షించుకోవాలని వ్యవసాయ శాఖ, భూసార పరీక్ష కేంద్రం ఏడిఏలు బి.దేవ్ సింగ్, పోరెడ్డి నాగమణిలు కోరారు. ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం పురస్కరించుకొని మిర్యాలగూడ మండలంలోని ఐదు రైతు వేదికలలో రైతులతో కలిసి ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా ఆలగడప రైతు వేదికలో మిర్యాలగూడ ఏడీఏ దేవ్ సింగ్, మిర్యాలగూడ రైతువేదికల ఏడిఏ నాగమణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడిఏ నాగమణి మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన, సుస్థిరమైన, సారవంతమైన నేలలను అందించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వాటిని సంరక్షించుకోవడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. అందులో భాగంగా నేలలోని సేంద్రియ కర్బన పదార్థాలను విచ్ఛిన్నం కాకుండా రైతులు సుస్థిర వ్యవసాయం చేయాలని సేంద్రియ ఎరువులను వాడాలని వేసవి దుక్కులు నేల వాలుకు అడ్డంగా చేసుకోవాలని పచ్చిరొట్ట ఎరువులను క్రమం తప్పకుండా వేసుకోవాలని సూచించారు. ఒక అంగుళం నేల ఏర్పడడానికి దశాబ్ది కాలం సమయం పడుతుందని నెలలో రసాయన ఎరువులు తగ్గించి కాపాడుకోవాలని తెలిపారు. మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్షా కేంద్రంలో పరీక్షించి సలహా మేరకు మాత్రమే ఎరువులు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సైదానాయక్, ఎస్టిఎల్ ఎఓ అర్చన, ఏఈఓలు రమేష్, షఫీ, అఫ్రీన్, గోపి, రమ్య, కాంగ్రెస్ కిసాన్ సెల్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, రైతులు జొన్నలగడ్డ మోహన్రెడ్డి, బి.రాఘవరెడ్డి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు

# హామీలను చేసి చూపే ప్రభుత్వం కాంగ్రెస్

- పారిశుద్ధ కార్మికులకు బట్టలను పంపిణీ చేస్తున్న కుంభం అనిల్ కుమార్
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- హ్యాండ్లూమ్‌వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 05** ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాక ముందుకే చెప్పిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో గురువారం ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా చేనేత జోలి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హ్యాండ్లూమ్ వాక్ కు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతాజీ చౌరస్తా వద్ద నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం చేనేత నాయకులు కార్మికులతో కలిసి ఆయన ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజీ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైౖ హౌస్ లోఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత10 ఏండ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ సొంత కుటుంబ ప్రయోజనాలకు తప్ప రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం తోడ్పాటు అందించలేదని ఆయన విమర్శించారు. కానీ కాంగ్రెస్ 10 నెలల ప్రజాపాలనతోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఎవరికి సాధ్యం కాని విధంగా రైతులకు 22 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి నా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలిపారు. మూసి ప్రక్షాళన కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పిందని కానీ నేడు ఈ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా మూసి ప్రక్షాళన కోసం కంకణ భద్రుడై పాదయాత్ర ద్వారా ప్రక్షాళన కోసం పనిచేస్తున్నాడు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక ప్రతిపక్షాలు పదేపదే విమర్శల గురి చేయడం సరికాదని వారికి చేసిన అభివృద్ధి తెలియజేయడమే నేటి ప్రజా విజయోత్సవాలకు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. కాగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల థ్రిఫ్ట్ పండుగ కోసం 465 కోట్ల రూపాయలను చేనేత కార్మికులకు అందించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా 36 కోట్ల రూపాయలను చేనేత కార్మికుల్లో ఖాతాల్లో జమచేసిందని ఆయన అన్నారు. చేనేత సంక్షేమం , కార్మికుల అభివృద్ధి కోసం త్వరలోనే నూతన పథకాలను ప్రవేశ పెట్టేదిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నాను ఆయన తెలిపారు. రైతుల మాదిరిగానే చేనేత కార్మికులకు రుణాలు అందించే దిశలో సన్నాహకాలను ప్రభుత్వం ఆలోచన లో ఉందని ఆయన అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్యశి శిబిరాన్ని ఆయనం ప్రారంభించి ఉన్నారు ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు యూనిఫాం లు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్ క లింగస్వామి, చేనేత జోలి అడిషనల్ డైరెక్టర్ పి వెంకటేశం. ఆర్ డి డి పద్మ, అసిస్టెంట్ డైరెక్టర్ చత్రపతి,జిల్లా చేనేత జోలి సహాయ సంచాలకులు మహమ్మద్ కామిల్ ,సొసైటీ పర్సన్ ఇంచార్జ్ శ్రీనివాసరావు, జిల్లా చేనేత నాయకులు తడక వెంకటేశం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకంపాండు, చేనేత నాయకుడు రాపోలు శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు యుగేందర్, ఏడిఏ కిషన్ , నాయకులు సీత సత్యనారాయణ, మెరుగు శశికళ, అంకం మురళి, చింతకింది రమేష్,భారత వాసుదేవ్, గుండు ఉప్పలయ్య , కర్నాటిపురుషోత్తం, కుడి కాల స్రుజన, గుర్రం హేమలత తదితరులు ఉన్నారు.

## సోలిస్ ట్రాక్టర్ వలన రైతులకు మేలు జరుగుతుంది





**పెన్ పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 5 ( నవ భూమి )** మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో సోలిస్ యానిమర్ లిమిటెడ్, కంపెనీకి సంబంధించిన సూర్యాపేట డీలర్ సంగీత్ రెడ్డి ఆధ్వర్యంలోడెమో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఇతర ట్రాక్టర్ల కంటే సోలిస్ కంపెనీ ట్రాక్టర్ వాడడం ద్వారా మైలేజ్, పికప్ విషయంలో మెరుగైన లబ్ధి పొందుతారని అన్నారు. అనంతరం మిగతా ట్రాక్టర్లతో సహా దిగుబడి పొలాలలో రైతుల ఎదుట వారి ట్రాక్టర్ తో దుక్కిదున్ని చూపించడం జరిగింది. అనంతరం రైతులకు భోజనం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులకు కంపెనీవారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చెరువును కలుషితం చేస్తున్న మాఫియాని అరికట్టాలి

### గ్రామస్తులు, జగన్ నాయక్ సబ్ కలెక్టర్‌కి వినతి

**మిర్యాలగూడ నవభూమి,** డిసెంబర్ 5:-మిర్యాలగూడ పట్టణంలో ఉన్న చికెన్ షాప్ లో నుండి చికెన్ వ్యర్థ పదార్థాలు తీసుకెళ్లి కొంతమంది వ్యాపారస్తులు చేపల చెరువులో వీటిని వాడుతున్నారు ఆ వ్యర్థాలతో పెరిగిన చాపలు ప్రజలు తినడం వల్ల,వారికి వ్యాధులు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే పరిస్థితి ఉందన్నారు ఆ వ్యర్థాల ద్వారా వచ్చే దుర్వాసనకు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయి. ఆ చెరువులో నీరు బోర్లోకి రావడం వల్ల మనుషులకు పశువులకు అనారోగ్యానికి గురై ప్రాణ నష్టం జరిగే పరిస్థితి ఉందని మాఫియా అని అరికట్టి మిర్యాలగూడ పట్టణంలో ఉన్న చికెన్ షాప్ ల నుండి పోతున్న వ్యర్థాలను అరికట్టాలని షాప్ లపై చర్యలు తీసుకోవాలని రుద్రారం ప్రజలకు జంతువులకు అనారోగ్య సమస్యలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మానవాళిగా మనందరి మీద ఉంది తక్షణమే అరికట్టి న్యాయం చేయవలసిందిగా సబ్ కలెక్టర్ కి కోరారు. కార్యక్రమంలో శ్రీను నాయక్ సూర్య నాయక్ పాల్గొన్నారు



## సరాయే మీరాలం మస్జిద్ కమిటీ ఎన్నికలు నిర్వహించాలి

### వక్ఫ్ బోర్డు సిఇఓకు ముసల్లియానే మస్జిద్ వినతి



**మిర్యాలగూడ, నవభూమి, డిసెంబర్ 5:-** మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 5:- రాష్ట్ర వక్ఫ్ బోర్డు పరిధిలోని మిర్యాలగూడ మస్జిదే సరాయి మీరాలం కమిటి ఎన్నికలు నిర్వహించాలని మిర్యాలగూడ ముసల్లియానే(నమాజ్ కు వచ్చే వారు) మస్జిదే సరాయి మీరాలం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లాఖాన్ కార్యాలయంలో కలిసి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా మసీదు సభ్యులు ఎంఎ.నాహీద్, సమీఖాద్రి, జర్నలిస్ట్ ఖాజా హామిదొద్దీన్, జహంగీర్ ముజీబ్, మోయిజ్, ఖమర్ లు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని వక్ఫ్ బోర్డు పరిదిలోని పురాతన మస్జిదే సరాయి మీరాలం (పెద్దమస్జిద్) కమిటీ కార్యవర్గం గడువు నవంబర్ 16న ముగిసిందన్నారు. గత 30 సంవత్సరాల నుంచి మస్జిద్ కమిటి ఎన్నికలు జరగలేదని, ఒకే వ్యక్తి అతనికి సంబంధించిన మద్దతుదారుల నిర్వహణలో చాలా లోపాలున్నాయన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఆస్తులున్నప్పటికీ వాటికి గుర్తింపు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక చొరవ రవ తీసుకొని ప్రజాసామబద్ధంగా మస్జిద్ కమిటీ ఎన్నికలు నిర్వహించే విదంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే కొత్త కమిటిని నియమించాలని సీఈఓ కు వివరించామని వారు తెలిపారు.

## తీరుమారని పోలీస్

**సూర్యాపేట -నవభూమి:** ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు తీసుకువస్తున్నా కొంతమంది పోలీసు అధికారుల్లో మార్పు రావడంలేదు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని డీజీపీ ఆదేశించినా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదు. పోలీస్ అధికారాలను అడ్డుపెట్టుకుని ఇష్టానుసారంగా కొందరు వ్యవహరిస్తున్నారు. స్టేషన్‌కు పనినిమిత్తం వెళ్తే జేబులు ఖాళీ కావాల్సిందే. ఉద్యోగం చేస్తున్నదే అక్రమ సంపాదనకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పలు సందర్భాల్లో పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మార్పు కనిపించడం లేదు. ఇందుకు తాజాగా మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు వ్యవహారమే ఉదాహరణగా నిలుస్తోంది. ప్రస్తుత సస్పెండ్‌తో కలిపి ఇది ఆయన సర్వీసులో మూడోది. పోలీసస్టేషన్ల నిర్వహణ కోసం గత ప్రభుత్వం నెలనెలా ఖర్చులు అందించేందుకు చర్యలు చేపట్టింది. స్టేషనరి, ఇతర ఖర్చులు, నేరాల నమోదు సంఖ్య ఆధారంగా నెలనెలా ఖర్చులు అందించేలా ప్రణాళిక తయారుచేశారు. అందులో భాగంగా పట్టణ పోలీసస్టేషన్లు నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరి, నకిరేకల్, హుజూర్‌నగర్, దేవరకొండ, యాదగిరిగుట్ట స్టేషన్లకు నెలకు రూ. 50వేలు, మిగతా స్టేషన్లకు నెలకు రూ. 25వేల చొప్పున అందజేస్తున్నా రు. అయినప్పటికీ స్టేషన్ ఖర్చుల పేరుతో సిబ్బం ది అవినీతికి పాల్పడుతున్నారు. గతంతో పోలిస్తే అవినీతి ఏమాత్రం తగ్గకపోగా ప్రభుత్వం నిర్వహణకు అందిస్తున్న డబ్బులు మరికొంత ఆదాయాన్ని సమకూర్చినట్లయింది. గతంలో పలువురిపై చర్యలు జిల్లాలో అవినీతి, అక్రమాలు, వివాదాలకు కారణమవుతున్న పలువురు పోలీసు అధికారులు, సిబ్బందిపై గతంలో ఉన్నతాధికారులు వేటువేశారు. అయినా మిగతా వారిలో ఏమాత్రం మార్పు రావడం లేదు. భయపడకుం డా అవినీతికి పాల్పడుతూనే ఉన్నారు. ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పలువురు పోలీసులపై చర్యలు తీసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అవినీతి, అక్రమాల కు పాల్పడినా వెంటనే వేటు వేస్తున్నారు. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఏడుగురు పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మేళ్లచెర్వు, గరిడేపల్లి లో ముగ్గురు కానిస్టేబుళ్లు, సూర్యాపేట పట్టణం లో ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తూ డబ్బు లు తీసుకుంటున్నారనే ఫిర్యాదుతో ముగ్గురు కా నిస్టేబుళ్లు, పోలీసశాఖకు చెందిన బైక్‌ను ఓ దుకాణం వద్ద పార్కింగ్ చేస్తే అది చోరీకి గురైం ది. ఈ విషయంలో ఒక ఏఆర్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. ఆత్మకూరు(ఎస్), పెన్‌పహాడ్, తుం గతుర్తి ఎస్ఐలు అక్రమ వ్యాపారాలను ప్రోత్సహిస్తు న్నారనే సమాచారం మేరకు మల్టీజోన్-2 ఐ జీ సత్యనారాయణ వారిని వీఆర్‌కు అటాచ్ చేశారు. తాజాగా అవినీతి ఆరోపణలు, ఇతర కారణాల కారణంగా మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులను సస్పెండ్ చేశారు. గతంలో కూడా సద రు ఎస్ఐపై పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు.

## పిట్టగోడ.. ఓ చెలికాడు



**రామగిరి, -నవభూమి:** వారిలో కొందరు మలిసంధ్యకు చేరువైన పెద్దలు, జీవితాలను కాచి వడపోసిన అనుభవజ్ఞులు. వివిధ రంగాల్లో నిష్ణాతులు, సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ వ్యవహారాల్లో తలపండిన వారు. పదవీ విరమణ దగ్గరైన వారు మరికొందరు. ఇలా వారంతా ప్రతి రోజూ ఒకచోట చేరి గ్రామపంచాయతీ నుంచి ప్రపంచ రాజకీయల వరకు చర్చిస్తారు. విదేశాల్లోని తమ పిల్లల గురించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తుంటారు. వర్తమాన అంశాలపై మంచి చెడులను విశ్లేషించడంతో పాటు మలిదశలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం వెతుకుతారు. రోజూ వచ్చే తమ సావాసగాళ్లు ఒక్కరోజు కనిపించకపోతే తల్లడిల్లుతుంటారు.. ఇక్కడ చేరిన పెద్దల అనుభవాలను తెలుసుకోవడానికి పిల్లలు కూడా వారి వద్దకు చేరి చర్చల్లో పాలుపంచుకుంటున్నారు. వివిధ అంశాలపై వారి సూచనలు, సలహాలు తీసుకుంటుంటారు. ఇదంతా నల్లగొండ పట్టణంలోని ఎనజి కళాశాల మైదానంలో ఉన్న గోడ మీద ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం కనిపించే అద్భుత దృశ్యాలు. గడిచిన ముప్పై, నలబై ఏళ్లుగా పెద్దలు ఈ మైదానం గోడపై కూర్చుని జరిపే చర్చలు ఆసక్తిగా ఉంటాయి. వీరి మాటలు వినేందుకు పలువురు ఇక్కడికి రోజూ వస్తారంటే అతిశయోక్తి కాదు. మూడు అడుగుల గోడ అనేక ముచ్చట్లకు వేదిక అయ్యింది. గజిబిజిగా మారిన ఈ ఆధునిక జీవనంలో వృద్ధులు, శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటు, పలకరించే వారులేక మనోవేదనకు గురవుతున్నవారికి ఈ పిట్ట గోడ కబుర్లకు నిలయం. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాల ప్రవేశ రోడ్డు వెంట ఉన్న ఒక చిన్న గోడ. ఉదయం, సాయింత్రం వేళల్లో ఆత్మీయ పలకరింపులతో కనిపిస్తూ వృద్ధుల సెంటర్ పాయింట్‌గా నిలిచింది. నిత్యం ఇక్కడకు వచ్చేవారు కిలకిల నవ్వులతో హాయిగా, ప్రశాంతంగా గడుపుతున్నారు. ఎంత ముఖ్యమైన పనైనా వదులుకుంటాం కానీ రోజూ ఇక్కడికి వచ్చి మాట్లాడుకోవడం మాత్రం మానుకోం అంటున్నారంటే ఈ గోడతో వారికి ఉన్న అనుబంధం ఎలాంటిదో చెప్పొచ్చు. ఏ విధంగా పిట్టగోడ వారికి స్నేహితుల్లో ఓ భాగమైంది. ఇక్కడ పుట్టినిల్లు వలె ఉంటుంది ఇక్కడికి ఎవరెవరో వస్తుంటారు. ఇక్కడికి వచ్చినవారందరం దోస్తులం అవుతాం. ఎవరి పుట్టినిల్లు ఎక్కడ ఉంటుందో కాని ఇక్కడికి వచ్చినవారందరికీ మాత్రం వారి పుట్టినిల్లులా ఉంటుంది. ఇక్కడ మంచి చెడు, ఆరోగ్యం అన్ని విషయాలపై మాట్లాడుకుంటాం. ఇంట్లో గొడవలు అయినా ఇక్కడికి వచ్చి కాసేపు ముచ్చటించుకుంటే అవన్నీ మరిచిపోవాల్సిందే. మనుసుకు కూడా ఎంతో హాయిగా ఉంటుంది. ఇంట్లో ఎన్ని బాధలున్నా సరే ఒక్కడికొస్తే అన్ని మర్చిపోవాల్సిందే. ఈ గోడ మాకు నవ్వు నవ్వించు లాంటి వేదికవంటిది. కష్టసుఖాలన్నీ ఇక్కడే పంచుకుంటాం. పిల్లల చదువులు, వారి భవిష్యత విషయాలు వంటివి ఒక్కరికి ఒకరం మాట్లాడుకుంటాం. కుటుంబంలో ఒడిదుడుకులు కూడా ఇక్కడే చెప్పుకుంటాం. శ్రీను రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఈ వాతావరణం ఎంతో ఆరోగ్యాన్నిస్తుంది ఉరుకుల పరుగుల ఈ జీవితంలో కాసేపు ఇక్కడికి వస్తే ఇక్కడున్న ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో మనసుకు ఎంతో హాయిగా ఉంటుంది. ఒకరి ముచ్చట్లు ఒక్కరి చెప్పుకోవడంతో మనసుల్లో ఉండే బాధలన్నీ తొలిగిపోయినట్లే అనిపిస్తది. రోగాలు ఉన్నా సరే మేం మాట్లాడుకునే మాటాలకు అవి నయమైనట్లుగా అనిపిస్తది. సర్వరోగ నివారిణిగా ఈ గోడ అని అనుకుంటాం.

## చనిపోతూ నలుగురికి పునర్జన్మ

**చౌటుప్పల్ -నవభూమి:** పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబసభ్యుల ఔదార్యం నలుగురికి కొత్త జీవితం ఇచ్చింది. బ్రెయిన డెడ్ అయిన మహిళ అవయవాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మునిసిపాలిటీలోని తంగడపల్లికి చెందిన బైరు అంజమ్మ (68) గత నెల 27న అకస్మాత్తుగా ఇంట్లో పడిపోయి గాయపడింది. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అంజమ్మకు బ్రెయిన డెడ్ అయినట్టుగా ఈ నెల 3వ తేదీన వైద్యులు నిర్ధారించారు. అవయవాలను దానం చేసేందుకు అంజమ్మ కుమారులు సుదర్శన, కిరణ్ అంగీకరించారు. దీంతో ఆసుపత్రి వైద్యులు జీవనదాన ట్రస్ట్‌కు సమాచారం ఇవ్వటంతో వారు అంజమ్మ అవయవాలను సేకరించారు. అంజమ్మ నుంచి సేకరించిన అవయవాలు (కళ్లు, కాలేయం, గుండె, కిడ్నీ) మరో నలుగురికి ప్రాణం పోయనున్నాయి. కాగా, అంజమ్మ అంత్యక్రియలు బుధవారం తంగడపల్లిలో నిర్వహించారు.